Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(1), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# మొలకల పున్నమి కథలు - వస్తు విశ్లేషణ

బాపన శివమ్మ

తెలుగు అధ్యాపకురాలు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రాయచోటి,

అన్నమయ్య జిల్లా.

సెల్ : 9581471476

మెయిల్ : mshtelugu@gmail.com

**పరిచయం** :- సాహిత్యం లోని వివిధ రకాల ప్రక్రియలలో కథ ఒకటి. ఇది నిజానిజాలతో కూడి ఉంటుంది. సాహిత్య పరిణామ క్రమంలో కథా ప్రాధాన్యత అంతా ఇంత అని చెప్పడానికి వీలు లేనిది. దేశాల వారీగా, ప్రాంతాలవారీగా కథ రూపాంతరం చెందుతూ ప్రాంతీయ స్థితిగతుల నేపథ్యంతో కథలు రావడం ప్రారంభమైంది. బ్రౌన్ నిఘంటువు ప్రకారం కథ అనగా " కొంత సత్యాంశంతో కూడిన కల్పిత గద్య గ్రంథం "అని అర్థం. తెలుగులో కొత్త కథ పుట్టి దాదాపు నూరు సంవత్సరాలయింది. ఈ నూరేళ్లలో దాదాపు లక్షకు పైగా కథలు రచించబడినట్లు ఒక అంచనా. ఈ కథలు ఎక్కువగా దిన, వార, మాస పత్రికలలో ప్రచురించబడ్డాయి. కొన్ని కథలు ప్రత్యేకంగా కథా సంకలనాలుగా ముద్రించబడ్డాయి. కారణం ఇతర సాహిత్య ప్రక్రియలతో పోల్చి చూస్తే కథకి ఆదరణ ఎక్కువ.

**నేపథ్యం**:- వస్తువు లేదా ఇతివృత్తం అనేది కథను ఆసక్తికరంగా మరియు ఆకర్షణీయంగా మార్చేందుకు అవసరమైన ఒక ప్రాథమిక అంశం. కథను నడిపించేది వస్తువు. పాఠకులను ఆకట్టుకునేది వస్తువు. సమాజానికి దిశా నిర్దేశం చేసేది వస్తువు. అందుకే మానవ జీవితంలో కథ ఒక భాగమైంది. "ఏ రకమైన సృజనాత్మక కృషికైనా ముందు ముడి సరుకు సిద్ధంగా పెట్టుకోవాలి. దానిని ప్రాసెస్ చేసుకొని నగిషీలు దిద్దుకుంటే గాని మనకు కావలసిన స్వరూపం ఏర్పడదు. ఈ ముడి సరుకునే సాహిత్య పరి భాషలో వస్తువు లేదా ఇతివృత్తం "అంటారని పోరంకి దక్షిణామూర్తి పేర్కొన్నారు. కథ కల్పితం నిజజీవితంలోని ఏదో ఒక సంఘటన గ్రహించి దాని చుట్టూ కొన్ని కల్పిత సంఘటనలు అల్లుతూ చేసే రచన. ముగింపు మన ఊహాకు అందకుండా ఉండాలి. అలాగే పాఠకునికి మంచి ప్రేరణను కలిగించాలి.

**యామయ్య సామి గుర్రం** :- కడప జిల్లా గ్రామాల్లోని ప్రజల మూఢనమ్మకాలు మరియు విశ్వాసాలను వస్తువుగా స్వీకరించి ఈ కథను రచించారు. యామయ్య స్వామి తన గుర్రంతో వచ్చి ఏ గ్రామంలో అయితే

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(1), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

విన్యాసాలు చేస్తారో ఆ గ్రామంలో వానలు కురిసి పంటలు పండుతాయని ప్రజల విశ్వాసం. రచయిత నివసించే గ్రామ పెద్ద ఒకరోజు ఏమైయ్య స్వామిని పిలిచి తమ గ్రామంలో విన్యాసాలు చేయించాడు. చివరి విన్యాసం చేసేటప్పుడు గుర్రం పగ్గాలు తెగి స్వామి రాళ్ల బావిలో పడి మరణించాడు. ఆ ప్రాంతంలో వారం రోజులపాటు ఆగకుండా వర్షాలు కురిసాయి. స్వామికి గుర్తుగా ఆయన మరణించిన చోటే గ్రామ పెద్ద గుడి కట్టించాడు. స్వామిగుర్రాన్ని రచయిత తీసుకుంటాడు. రాళ్ల బావి వైపు వెళ్ళినప్పుడల్లా రచయిత మనసు ఎంతో బాధకు గురవుతుంది. అలాగే గుర్రం కూడా తన వేగాన్ని తగ్గించి మెల్లగా అడుగులు వేస్తూ తన బాధను వ్యక్తం చేస్తుంది. మూక జీవాలకు యజమాని పట్ల ఉండే స్వామి భక్తిని ఈ కథ తెలియజేస్తుంది.

**శిలబండి** :- ఈ కథలో శిలబండి అనే ఒక మొక్కుబడి ఆచారాన్ని రచయిత వస్తువుగా స్వీకరించారు. ఈ ఆచారంలో మేకపిల్ల రక్తం కారుతూ ఉంటే బాధతో అరుస్తూ ఎంత నిస్సహాయ స్థితిలో ఉంటుందో అలాగే తక్కువ కులానికి చెందిన చిన్నమ్మిని రెడ్డి అత్యాచారం చేసినప్పుడు ఆమెలోని నిస్సహాయత ఒకటే అనిపిస్తుంది. తన ప్రియురాలు మరణానికి కారణం తన తండ్రే అని తెలుసుకున్న నాయకుని హృదయ వేదన పాఠకుల మనసును సైతం ఆవేదనకు గురిచేస్తుంది. చిన్నమ్మి మరణానికి ప్రతీకారంగా తండ్రిని చావుకు గురిచేసి, తండ్రి ఆక్రమించిన భూములను ఎవరివి వారికి ఇచ్చేయమని చెప్పడం నాయకునిలోని ధర్మాన్ని తెలియజేస్తుంది. ఈ కథలో శిలబండి కట్టి మొక్కులు తీర్చుకోవడం వల్ల పాపాలు, అరిష్టాలు పోవని, జనం పెట్టే శాపాలే అరిష్టాలని వెంకట రెడ్డి పాత్రతో రచయిత చెప్పించిన వాక్యాలు అక్షర సత్యం.

**మూడు పదున్ల వాన** :- ఈ కథలో భూమి మీద మమకారం ఉన్న రైతు ఆవేదనే వస్తువు. అంకిరెడ్డి ఒక చిన్న రైతు. పంటలు పండే భూమంటే ప్రాణం. ఇతని భార్య సుభద్ర కూతురు కొడుకు పై మమకారంతో వారి ఉన్నతికై ఆరాటపడుతుంది. దానికోసం గాను వ్యవసాయానికి సాయం చేసే ఎద్దులను, ఆరు ఎకరాల భూమిని అమ్మిస్తుంది. మిగిలిన భూమిని కౌలుకి ఇప్పిస్తుంది. వేసిన పంటలు వరదలకు కొట్టుకుపోయి కౌలు డబ్బులు చేతికి రావు. అమెరికా వెళ్ళిన కొడుకు మోసపోయి తిరిగి ఇంటికి వస్తాడు. భార్య భర్తల మధ్య పెద్ద గొడవ జరుగుతుంది. కొడుకు, భార్య మధ్య నలిగిపోయిన అంకిరెడ్డి చివరికి ఆత్మహత్య చేసుకుంటాడు. ఈ కథలో అంకిరెడ్డి పాత్ర సన్న కారు రైతులు పడే బాధలకు ప్రతీకగా చిత్రించబడింది.

**మొలకల పున్నమి**:- కడప జిల్లాలో జరుపుకునే మొలకల పున్నమి పండుగను వస్తువుగా స్వీకరించి ఈ కథ రాయడం జరిగింది. రచయిత తన కన్న వాళ్ళతో లక్కిరెడ్డిపల్లె జాతరకు వెళ్ళినప్పుడు అక్కడనుండి సాంబడు అనే అనాధను తమ ఇంటికి తీసుకువస్తారు. కాలంతో పాటు రచయితకి సాంబడికి మంచి స్నేహం ఏర్పడింది. రచయితకి గుడిసెలో ఉండే శ్యామలపై కోరిక కలుగుతుంది. ఎలాగైనా తన కోరిక తీర్చుకోవాలని ఎన్నో ప్రయత్నాలు చేస్తూ ఉంటాడు. శ్యామలపై తనకున్న కోరికను, దాన్ని తీర్చుకోవడానికి చేసే

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(1), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ప్రయత్నాలను రచయిత చెప్పినప్పుడల్లా సాంబడు నవ్వుతూ ఉండేవాడు. కొన్ని రోజుల తర్వాత సాంబుడు పాము కాటుకి గురై మరణిస్తాడు. చివరికి మొలకల పున్నమి పండుగ రోజు ఆమె తన స్నేహితుడైన సాంబడ్ని ప్రేమిస్తుందని తెలుసుకుని కుమిలిపోతాడు. ప్రేమకు, కోరికకు మధ్య ఉన్న భేదాన్ని రచయిత ఈ కథలో చాలా అర్థవంతంగా వివరించడంతో పాటు ఊహాకందని ముగింపు ఇవ్వడం ఈ కథలోని ప్రత్యేకత.

**మాండవ్యం** :- ఈ కథలో కరువు, వలసలు, వర్షం కోసం జరిగే బలిదానాలు వస్తువులుగా కనిపిస్తాయి. దీనిలో కథానాయకుడు వీర శివుడు. ఇతని భార్య పార్వతి గ్రామ ప్రజల కోసం ఆత్మబలిదానం చేసుకుంటుంది. అయినా వర్షాలు పడవు. వీరశివుడు వర్షం కోసం పీర్ల పండుగ ఘనంగా జరిపించి అగ్నిగుండం తొక్కినా కూడా ఫలితం లేకుండా పోయింది. చివరికి కాటి కాపరి ద్వారా మాండవి నదీ తల్లి ఆత్మ బలిదానం కోరుకుంటుందని తెలుసుకుంటాడు. గ్రామం కోసం ఆత్మబలిదానానికి సిద్ధపడతాడు. చస్తే వానలు కురుస్తాయి అంటే రోజుకు ఒకరం చచ్చిపోయే వాళ్ళం కదా ఆ మాండవి తల్లికి ఎప్పుడు కరుణ కలిగితే అప్పుడే వానలు పడతాయని గ్రామస్తులు సర్ది చెప్పి, అతని బలిదానాన్ని అడ్డుకున్నారు . మాండవి తల్లి కరుణతో చినుకు తర్వాత చినుకుగా మొదలైన వాన రోజుల తరబడి కురుస్తూనే ఉంది. వాగులు, వంకలు పొంగాయి. ఎక్కడ చూసినా నీళ్ళు. మాండవి తల్లి నదిలో పారే నీటిలో కరువు కొట్టుకుపోయింది. గ్రామం కోసం ఆత్మబలిదానం చేసుకోవడానికి సిద్ధపడిన ఆదర్శ దంపతులుగా వీరశివుడు పార్వతి నిలిచిపోయారు.

**డేగల రాజ్యం**:- ఫ్యాక్షన్ రాజకీయాన్ని ఇతివృత్తంగా చేసుకొని ఈ కథ రాయబడింది. మల్లారెడ్డి చెంచి రెడ్డి అనే ఇద్దరు అన్నదమ్ములు చెరో రాజకీయ పార్టీలో చేరడంతో ఉమ్మడి కుటుంబం కాస్త రెండు ముక్కలవ్వడమే కాకుండా ఊరు కూడా రెండు వర్గాలుగా చీలిపోయింది. ఒక వర్గంలోని వారు మరొక వర్గం లోని వారిని చంపడంతో ఫ్యాక్షన్ రాజకీయాలు మొదలయ్యాయి. ఫలితంగా బలహీన వర్గాల వారు బలి పశువులయ్యారు. తండ్రి మరణంతో తిరిగి అన్నదమ్ములు ఒకటయ్యారు. చెంచిరెడ్డి అతని కొడుకు ఫకీర్ రెడ్డి ఎమ్మెల్యే అండ చూసుకొని ఊరుని అన్ని విధాల దోచుకుంటూ ఉన్నారు . ఈ అన్యాయాలను ఎదిరించిన వీరనాగులు పంచాయితీలో ఫకీర్ రెడ్డితో పాటు అతని స్నేహితులను కూడా తరిమి తరిమి చంపేశాడు. దాంతో ఊరు తిరిగి పచ్చగా మారుతుంది. ఈ కథలో రచయిత ఫ్యాక్షనిజం వల్ల గ్రామాలలో శాంత్రి భద్రతలు లేకుండా పోతున్నాయని, ఫ్యాక్షనిజం లేని గ్రామాలు ఉండాలని కోరుకున్నారు.

**ఏడు లాంతర్ల సెంటరు** :- స్వాతంత్రానికి ముందు దొరల పాలనలో ప్రజల కష్టాలను వస్తువుగా స్వీకరించి రచయిత ఈ కథను రచించారు. బ్రిటిష్ వారిని మీ దేశానికి మీరు పొండ ని అన్నందుకు భూపాల్ను ఏడు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(1), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

లంతర్ల సెంటర్ కాడ పట్టపగలే ఉరి తీశారు. పాలెగాడు తిమ్మారెడ్డిని ఏనుగుతో తొక్కించి చంపారు. గుహలో దాక్కున్న దివిటీ దొంగల్ని ఫిరంగి గుండుతో పేల్చి అంతమొందించారు. వీటన్నిటిని వీర నాయుడు ప్రత్యక్షంగా చూస్తూ ఉన్నాడు. దొరను చంపాలనే కోరిక మనసులో జ్వలిస్తూనే ఉన్నా సమయం కోసం ఎదురుచూస్తూ దొరబండని తోలేవాడు. కరువు కాలంలో ప్రజల ఆకలి తీర్చడానికి గంజి కేంద్రాల ఏర్పాటులో రహస్యంగా పాలుపంచుకున్నాడు. సహాయ నిరాకరణ ఉద్యమంలో గాంధీజీ ఉపన్యాసాలు విని ఉత్తేజితుడైనాడు. ఒకరోజు దొరను బండిలో తీసుకెళ్తూ ఏడు లాంతర్ల సెంటరు దగ్గర బండి ఆపి ఉక్కు స్తంభం ఎక్కి దొర చూస్తుండగానే జాతీయ జెండా ఎగురవేశాడు. దొర తన తుపాకీతో వీర నాయుడుని కాల్చి చంపాడు. రెండు రోజుల తర్వాత దొర బండి కొండమీద పల్టీ కొట్టి దొర మరణించాడు. గాంధీజీ పిలుపుతో స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారో కళ్ళకు కట్టినట్లు రచయిత ఈ కథలో తెలియజేశారు.

**దీపమాను** :- సీమ ప్రజలను కష్టాలకు గురి చేసే రెడ్లే కాదు వారి కష్టాలను చూసి కరిగిపోయే గుండెలు కూడా ఉంటాయని చాటి చెప్పిన కథ ఇది. దీనిలో దాతృత్వమే కథా వస్తువు. వీరశివారెడ్డిది పెద్ద కుటుంబం. దానం చేయడంలో వీరికి సాటి లేదు. కరువు రోజుల్లో సైతం ఆకలని వచ్చిన వారందరి ఆకలి తీర్చి పంపేవాడు. కరువు వల్ల ప్రజలు ఆకలితో అలమటించారు. జనానికి అన్నం పెట్టడానికి చివరికి తన రాతి మేడను అమ్మేయాలని నిర్ణయించుకుని మిగిలిన రెడ్లకు కబురు పంపించాడు. ఆ రాతి మేడను పూర్తిగా కొనే తాహతు తమకు ఎవరికీ లేదని స్థలాన్ని ఒకరికి రాళ్లను మరొకరికి ఇలా వేరువేరుగా అమ్మితే కొంటామని చెప్పారు. రాతి మేడలోని రాళ్లు తీసుకుపోవడానికి మేడను కూల్చడంతో అది చూసిన వీరశివారెడ్డి గుండె ఆగి మరణించాడు. ఊరి ప్రజల గుండెల్లో శాశ్వత కీర్తి సంపాదించుకుని దేవుడైనాడు. ఈయన సమాధి దగ్గర ఎప్పుడూ దీపం వెలుగుతూనే ఉంటుంది.

**పూల చేతులు**:- పిల్లల సుఖం కోసం తల్లి పడే తపన ఆవేదనే ఈ కథలో వస్తువు. జానకమ్మకు నాగప్పతో చిన్నతనంలోనే పెళ్లి జరిగింది. తమ్ముడి మోసం వల్ల నాగప్ప ఆస్తి పోగొట్టుకొని భార్యతో పాటు సీతా సాగరం వెళ్లి స్థిరపడ్డాడు. శ్రీరాముని దేవాలయంలో పనిచేసుకుంటూ జీవిస్తున్నారు. కల్తీ కళ్ళు తాగి నాగప్ప మరణించాడు. జానకమ్మకు ఒక కూతురు జన్మించింది. దేవాలయం వారి సాయంతో పూలంగిడి పెట్టుకుని స్వసక్తితో కూతురు లక్ష్మిని పెంచి పెద్ద చేసి పెళ్లి చేస్తుంది. తన భర్త లాగే అల్లుడు కూడా తాగి కూతుర్ని బాధపెడుతున్నాడని తెలుసుకుని కుమిలిపోతుంది. ప్రతి నెల తన సంపాదనంతా అల్లుడికి ఇచ్చి కూతురుని జాగ్రత్తగా చూసుకోమని చెబుతూ ఉంటుంది. జానకమ్మ మరణించిన తర్వాత భర్త పెట్టే బాధలు భరించలేక భర్తను వదిలేసి వస్తుంది లక్ష్మి. తల్లిలాగే తాను కూడా దేవాలయం వారి సాయంతో పూల అంగడి పెట్టుకుని జీవిస్తూ ఉంటుంది. ఈ కథలో జానకమ్మకి,లక్ష్మికి మధ్య ఉన్న తరాల అంతరంతో పాటు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(1), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

మనోధైర్యంలో వ్యత్యాసం కనిపిస్తుంది. కష్టాలు వచ్చినప్పుడు కుమిలిపోకుండా ఎదుర్కొని నిలబడాలనే సందేశం ఈ కథలో దాగి ఉంది.

**దింపుడు కల్లం ఆశ**:- ఈ కథలో "మంచితనమే" కథా వస్తువు. వీరాపురం అనే గ్రామానికి పెద్ద ధర్మారెడ్డి. రైతు కుటుంబాలను ఆదుకుంటాడు. బ్యాంకు రుణాలు మాఫీ చేయిస్తాడు. రోడ్లు, ఆసుపత్రి, పక్కా గృహాలు, గుడి, నీళ్ల ట్యాంకు, పంటలకు డ్రిప్ ఇరిగేషన్ మొదలైన అభివృద్ధి పనులు చేయించాడు. అలాంటి మంచి మనసున్న ధర్మారెడ్డి మరణిస్తే ప్రజలు నమ్మలేకపోయారు. దింపుడు కల్లం దగ్గరైన బ్రతికి వస్తాడని ఎదురు చూస్తారు. కానీ అది జరగదు. ఊరి బాగు కోసం అహర్నిశలు కష్టపడి అభివృద్ధి సాధించిన మహనీయుడు కోసం ప్రజలు తమలో తాము పడే మానసిక వేదనను రచయిత కళ్ళకు కట్టినట్లు వర్ణించాడు. ధర్మారెడ్డి లాగా ప్రతి ఒక్కరూ నడుచుకుంటే గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం వస్తుందని రచయిత ఈ కథ ద్వారా తెలియజేశారు.

**మైనం బొమ్మలు**:- పూట గడవని స్థితిలో పూనా ప్రయాణమయ్యే లంబాడి యువతుల కన్నీటి జీవితాలను వస్తువుగా స్వీకరించి ఈ కథను రచించారు. వినోద్ నాయక్ ఒక లంబాడి తండాలోని పిల్లవాడు. తండ్రి తాగుబోతు. అక్క పద్మ అందగత్తె. డబ్బు కోసం తండ్రి పద్మను పూనా బూమ్మకు అమ్మేశాడు. వినోద్ నాయక్ హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్నాడు. డబ్బు కోసం తండ్రి చేసే గొడవలకు భయపడి ఊరు వదిలి వెళ్ళిపోయాడు. తాండా వదిలి, జిల్లా వదిలి, రాష్ట్రం వదిలి, దేశం వదిలి, అమెరికా వరకు ఎదిగాడు. పాతిక సంవత్సరాల తర్వాత తిరిగి తండాకు వచ్చాడు. వెన్నెల్లో మెరిసే వెండి నదిలా ఉండే అక్క పద్మ ఇప్పుడు ఎండిన నదిలా కనబడుతుంది. తండాకు జీవం పోయమని కోరుకుంటుంది. అక్క కోరిక ప్రకారం పూనా బూమ్మతో తాండ యువతలను పూనా వెళ్ళనీయకుండా చేసి వారికి జీవనోపాధి కల్పిస్తాడు. ఈ కథలో రచయిత లంబాడీ యువతులు తాము మైనం బొమ్మలుగా మారి వారి జీవితాలను కొవ్వొత్తులుగా కలిగిస్తూ తమ వారి జీవితాలలో వెలుగు నింపటానికి పడే తాపత్రయాన్ని, వాళ్లు ఎదుర్కొనే కష్టాలను తెలియజేశారు.

**శ్రీమాన్ దొరవారికి**:- ప్రకృతితో చలగాటమాడితే జరిగే విధ్వంసమే ఈ కథలో వస్తువు. దొమ్మర పాలెం అనే గిరిజన గూడెం ఆంధ్ర, ఒరిస్సా రాష్ట్రాల సరిహద్దులోని గ్రామం. ఈ గూడెం లోని ప్రజలకు రెండు రాష్ట్రాలు మంజూరు చేసే నిధులన్నీ అధికారులే స్వాహా చేస్తుంటారు. ఆ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తయారు చేయాలని రెండు రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. అక్కడ నివసించే గిరిజనులని కొండపైకి పంపించేశారు. వీరయ్య తాత అనే స్వాతంత్ర్య సమరయోధుడు అక్కడ జరుగుతున్న అన్యాయాలను తెలియజేస్తూ భారత రాష్ట్రపతికి ఒక ఉత్తరం రాశాడు. వరదలు వచ్చి అక్కడ కట్టిన అక్రమ కట్టడాలన్నీ కూలిపోయాయి. చివరికి అధికారుల్ని గిరిజనులే రక్షించాల్సి వచ్చింది. వీరయ్య తాతకు పింఛను మంజూరు చేసింది ప్రభుత్వం.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(1), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

గూడెంలో ఒక పాఠశాలను నిర్మించి ఉపాధ్యాయుని నియమించింది. కానీ ఇవి చూడటానికి వీరయ్య తాత లేడు. గిరిజనులకు, స్వాతంత్ర్య సమరయోధులకు జరుగుతున్న అన్యాయాలు, అధికారుల దౌర్జన్యాలు, అడవులను నాశనం చేసి డ్యాములను కట్టడం వల్ల కలిగే నష్టాలు, నదులపారుదలను అడ్డుకొని స్థలాలను కబ్జా చేయడం వల్ల కలిగే ఉపద్రవాలను రచయిత ఈ కథలో తెలియజేశాడు.

**మంత్రసాని వైద్యం** :- అగ్రవర్ణాల ఇళ్లలో జరిగే తప్పులకు నిస్సహాయులను ఎలా బలి పశువులను చేస్తారో ఈ కథ తెలియజేస్తుంది. ఇదే ఈ కథలోని వస్తువు.. రామిరెడ్డి భార్య ప్రమీల భర్తకు మగతనం లేని కారణంగా మాదిగోళ్ళ కొండయ్యతో సంబంధం పెట్టుకుని గర్భం దాల్చింది. తరువాత జరగబోయే పరిణామాలను ఊహించుకుని తన కడుపున పుట్టబోయే బిడ్డను పురిట్లోనే చంపమని కాంతమ్మను వేడుకుంటుంది. ప్రమీల అత్తమాత్రం తల్లికి ఏమైనా పర్లేదు బిడ్డను బతికించమంటుంది. కాంతమ్మ బిడ్డను చంపకుండా వెళ్ళిపోతుంది. ప్రమీల తన బిడ్డను తానే వడ్ల గింజ వేసి చంపుతుంది. కానీ ప్రమీల అత్త బిడ్డను మంత్రసాని చంపిందని పంచాయతీ పెట్టించి గ్రామ బహిష్కరణ శిక్ష వేయిస్తుంది. తాను ఏ తప్పు చేయకపోయినా విధి లేని పరిస్థితుల్లో కాంతమ్మ వేరే గ్రామానికి వెళ్ళిపోతుంది. ప్రమీల వంటి విధి వంచితుల జీవితంలోని కష్టాలను రచయిత వాస్తవ సంఘటనను తలపించేలా వర్ణించాడు.

**ముగింపు**:- ఈ కథా సంకలనంలో మొత్తం 13 కథలు ఉన్నాయి. ఒక్కో కథలో ఒక్కోరకమైన వస్తువు కనిపిస్తుంది. ప్రత్యేకించి కడప జిల్లాలోని ఆచార వ్యవహారాలు, నమ్మకాలు, గ్రామీణ ప్రజల మధ్య ఉండే ప్రేమాభిమానాలు, కరువు కోరల్లో రైతులు పడే బాధలు, రైతు ఆత్మహత్యలు, నిమ్న వర్గాల నిస్సహాయతలు, అగ్రవర్ణాల దౌర్జన్యాలు, ఫ్యాక్షనిజం, తోటి ప్రజల బాగు కోసం తమ ఆస్తులను తృణప్రాయంగా దానం చేసిన దాతలు, ప్రేమలు, గ్రామ రాజకీయాలు ఇలా ఒక్కో కథలో ఒక్కో రకమైన వస్తు వైవిధ్యం కనిపిస్తుంది. సాధారణంగా మనిషి జీవించడానికి చేసే ప్రతి పనిలో ఒక పోరాటం దాగి ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అలాంటి పోరాటాలు ఎన్నో ఈ కథల్లో కనిపిస్తాయి. సమాజాన్ని మంచి వైపుకి నడిపించే శక్తి ఈ కథలకు ఉంది. ఒక్కో కథ ఒక్కో మానవీయ కోణాన్ని ఆవిష్కరించింది. పీడిత వర్గాల దుస్థితి పీడకుల దుర్మార్గాలు కనిపిస్తాయి. ఈ కథలను చదవగానే పాఠకుడిలో కొత్త చైతన్యం ఉదయిస్తుంది. సీమ గుండె చప్పుడు ఈ కథల్లో ప్రతిధ్వనిస్తుంది.

**ఆధార గ్రంథాలు** :-

1. కథా శిల్పం - వల్లంపాటి వెంకటసుబ్బయ్య

2. కథానిక స్వరూప స్వభావాలు - పోరంకి దక్షిణామూర్తి

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:11(1), November, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

3. తెలుగు కథలు - కథన రీతులు - సింగమనేని నారాయణ

4. తెలుగు కథ వికాసం - పాలగుమ్మి పద్మరాజు

5. తెలుగు కథ నాడు,నేడు - కోడూరు శ్రీరామమూర్తి

6. మొలకల పున్నమి కథలు - వేంపల్లి గంగాధర్

7. మొలకల పున్నమి కథలు పరిశీలన - మిడమనూరు హిమాలిని